వైయస్ఆర్ అంటే ఒక పేరుకాదు ఒక బ్రాండ్: మంత్రి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణ ప్రాంతంలోని శని వారం ఉదయం బాలికల ఉన్నత పాఠశాలలోని రాష్ట్ర మంత్రివర్యులు మాట్లాడుతూ వైయస్సార్ అంటే ఒక పేరు కాదు ఒక బ్రాండ్ అని ఎన్నో కోట్ల మంది గుండెల్లో మారుమోగే గుండె చప్పుడు వైయస్సార్" అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రి ఆర్.కె.రోజా తెలిపారు. మహానేత కీ. శే వైఎస్. రాజశేఖర్ రెడ్డి 74వ జయంతిని పురస్కరించుకొని పుత్తూరు జెడ్.పి.బాలికల హైస్కూల్‌లో శనివారం జరిగిన మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించిన సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి ప్రసంగించారు. మంత్రి మాట్లాడుతూ స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో ప్రజలకు ఎనలేని సేవలు చేసారని కొనియాడారు. మన కోసం ప్రజా సంకల్ప యాత్ర నిర్వహించిన వైఎస్ఆర్ గురించి ఎంత చెప్పినా కూడా చాలా తక్కువే అనిపిస్తుందని అన్నారు. తెలుగు వాళ్ళ కోసం పుట్టిన మానవాతీత శక్తి అని, ఎందుకంటే ప్రతి కుటుంబం కష్టాలు తీర్చాలని, ఎలా వారికి ఆర్థికంగా భరోసా కల్పించాలని, ఎలా పిల్లలు చక్కటి చదువులుచదువుకోవాలని, ఆరోగ్యంగా ఉండాలి అని అనేక సంక్షేమ పథకాలను ఎవరు ఆలోచించని విధంగా ఆలోచించి తీర్చిదిద్దారని పేర్కొన్నారు అన్ని కులాల వారు అన్ని వర్గాల వారు తమ కుటుంబ సభ్యులు సీఎం అయితే, ఆ విధంగా ఆయన అందరి కోసం చేసారని తెలిపారు .వైస్సార్ డాక్టర్ గా ఒక్క రూపాయికే వైద్యం చేసిన సంగతి మనందరికీ తెలుసని, సీఎం కాకముందు పేదవాడికి ఒక జబ్బు వస్తే ఎలా తల్లడిల్లిపోతాడు అని అర్థమైంది కాబట్టే తాను ముఖ్యమంత్రి కాగానే ఆరోగ్యశ్రీ తీసుకొచ్చి, ఈ రోజు గుండె ఆపరేషన్ నుంచి పెద్దపెద్ద వ్యాధులకు కూడా ప్రభుత్వమే దగ్గరుండి వారికి ఫ్రీగా వైద్యాన్ని అందించే విధంగా చర్యలు చేపట్టాడు కాబట్టే ఈ రోజు దేశమంతా కూడా ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్ వాళ్ల ఆదర్శంగా తీసుకొని ముందుకు నడిపిస్తున్నారని వివరించారు. వైయస్సార్ గారే కాదు ఆయన పాలన కూడా దమ్మున్న పాలనే, ఎందుకంటే ఆయన ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని కూడా ఆ తర్వాత వచ్చిన కదిలిస్తే ప్రజలు తరిమి కొడతారు అనే భయం వల్ల కూడా అంత అద్భుతమైన తీసుకొచ్చాడని, వాటి వల్ల ఎంతో మంది జీవితాలు నిలబడ్డాయని అలాంటి వైయస్సార్ జయంతి సందర్భంగా ఆయనకు ఇష్టమైన వైద్య వృత్తి కాబట్టి మెగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తండ్రి రెండు అడుగులు ముందుకు వేస్తే కొడుకు నాలుగు అడుగులు ముందుకు వేస్తారని ఎలక్షన్స్ ముందు చెప్పాను కానీ 400 అడుగు ముందుకేశారని చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత వైద్య రంగంలో పెను మార్పులు తీసుకొచ్చారని వివరించారు. అంతే కాకుండా ఈరోజు పుత్తూరు అర్బన్ లో రెండు అర్బన్ హెల్త్ సెంటర్లు ప్రారంభించామని నగరి లో అర్బన్ హెల్త్ సెంటర్లు కూడా రెండు ఓపెన్ చేసే స్టేజ్లో ఉందని తెలిపారు. ఎవరికి ఏ సమస్య ఉన్నా కూడా చిన్న వాటికి కూడా ఇంటికి డాక్టర్ వెళ్లి చూస్తే కార్యక్రమం ఫ్యామిలీ డాక్టర్ పథకం తో ఇంటికి వెళ్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు ఇప్పుడు హైదరాబాద్ చెన్నై తమిళనాడు కర్ణాటక పెద్ద హాస్పిటల్‌లో కూడా ఆరోగ్యశ్రీలో వర్తింప చేసే ఈ రోజు ప్రజలను కాపాడు కుంటున్న నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అన్నారు .మహనీయుడు కీ.శే వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి ఆయన ఏమైనా చేయాలనుకుని మిగిలిపోయినవన్నీ నేను చేస్తాను అని జగన్మోహన్ రెడ్డి పావురాళ్ళ గుట్ట వద్దప్రమాణం చేశారు. ప్రాణాలుతీయాలనుకున్నారని తప్పు చేయకున్నా జైల్లో పెట్టారని కానీ అన్ని భరించి తండ్రి కోసం త్యాగం చేసిన ఏకైక కుమారుడు జగన్ మోహన్ రెడ్డి కొనియా దారు. రాజశేఖరరెడ్డి చేసిన సంక్షేమం అభివృద్ధి కాకుండా ఆయన లేకుండా కూడా అదే కంటిన్యూ చేస్తున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి తెలిపారు ఈ రోజు మనమందరం కూడా రాజశేఖర్ రెడ్డి గుర్తు చేసుకోవాల్సిన రోజు అన్నారు. ఆయన ఏదైతే కోరుకున్నాడు ఆ విధంగా ప్రజలకు మనందరం కూడా ప్రజాప్రతినిధులు సర్వీస్ చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు మధుసూదన్ రెడ్డి, పుత్తూరు మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సీఈఓ, డాక్టర్లు, రాష్ట్ర డైరెక్టర్ లు కమిటీ చైర్మన్లు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ శాఖ సమావేశం

విశాలాంధ్ర -చిల్లకూరు: తిరుపతి జిల్లా, గూడూరు నియోజకవర్గం, చిల్లకూరు మండలపరిదిలోని ఎగువ రాజుపాళెం గ్రామంలో శాఖ ముఖ్యులు వడ్డిపల్లి అంకయ్య అధ్వర్యంలో ముఖ్య అతిధిగా సీనియర్ సిపిఐ నాయకులు చీపినేటి ప్రభాకర్ మరియు యువకులు గూడూరు సిపిఐ కార్యదర్శి శశి కుమార్ , మండల కార్యదర్శి గుండాల రమేష్ బాబు అధ్యక్షత న శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కుదుముల శ్రీనివాసులు , కొట్టు రామలక్షమ్మ మరియు కొట్టు మణి లను శాఖ కార్యదర్శి, మహిళాసంఘంమరియు ఉప కార్యదర్శి భాధ్యులు గా గుర్తించడం జరిగింది. పార్టీ నియమావళి ప్రకారం పనివిధానం, సమస్యలు గుర్తింపు, పరిష్కారం కోసం రాజీలేనిపోరాటం చేయాలని దిశానిర్దేశం చేశారు.

"జనంతో జనసేన..

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతిలో "జనంతో జనసేన" అనే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను, కరపత్రాలను శనివారం అలిపిరి శ్రీవారి చెంతన స్వామి వారికి కొబ్బరి కాయలుకొట్టి "జనంతో జనసేన కార్యక్రమం విజయవంతం అవ్వాలని మొక్కలు మొక్కుకొని పోస్టర్లను రిలీజ్ చేయడం జరిగింది.. ఈ సందర్భంగా కిరణ్ రాయల్ మరియు ముఖ్య నేతలు మాట్లాడుతూ రేపు ఆదివారం 33 వ వార్డు స్రావన్గర్స్ కాలనీ నుంచి జనంలోకి జనసేన అనే కార్యక్రమం మొదలు పెట్టడం జరుగుతుందని తద్వారా ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారాలకు కృషి చేయడమే జనసేన లక్ష్యమని, రాబోవు రోజుల్లో పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రి చేసుకొని తీరుతామని, దీనికోసం జనసేన కార్యకర్తలు నాయకులు వీర మహిళలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో జనసేన పార్టీ రాష్ట్ర, జిల్లా, పట్టణ కమిటీ నాయకులు రాజా రెడ్డి, బాబ్జి, సుభాషిని, వనజమ్మ, హేమ కుమార్, ముక్కు సత్యవంతుడు, కొండా రాజమోహన్, మునస్వామి, కిషోర్, హేమంత్, జీవన్ పురుషోత్తం, సాయి దేవ్, ఆదికేశవులు, బాబు, కోమల్, జయ రెడ్డి, విజయ రెడ్డి, లక్ష్మీ, దుర్గ, చందన, విశ్వ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ వెంకన్నకు బంగారు చైన్ కానుక

విశాలాంధ్ర- తిరుపతి : శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ అర్చకులు బాలాజీ రంగకుమార్ శనివారం 30 గ్రాములు బరువు గల సుమారు రూ. 1.82 లక్షల విలువైన బంగారు చైన్‌ను స్వామివారికి కానుకగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో యమ్.గోపీనాథ్, అర్జితం ఇన్స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, ఆలయ అర్చకులు నారాయణాచార్యులు పాల్గొన్నారు.

ఘనంగా వైస్సార్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర -బాలాయపల్లి : దివంగత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 74 వ జన్మదిన వేడుకలు మండలం లోని నిడిగల్లు గ్రామం లో వైస్సార్సీపీ నాయకులు వెలంపాటి కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా పాల్గొన్న మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మల్లెమాల గోపికృష్ణా రెడ్డి వైస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ రాజశేఖరరెడ్డి తన పాలనలో ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసారన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ సురేంద్ర రెడ్డి, నిడిగల్లు సొసైటీ చైర్మన్ రంగనాథం వైస్సార్సీపీ నాయకులు రాఘవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. మండలకేంద్రంలో కనపడని వైస్సార్ జయంతి మండల కేంద్రం లో వైస్సార్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలు మండల పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో జరపడం ఆనవాయితి. ఈ సంవత్సరం మాత్రం కనీసం విగ్రహం కడిగి పూలమాల వేసినవారు కూడా ఎవ్వరు లేకపోవడం తో వైస్సార్సీపీ శ్రేణులు నిరాశలో మునిగిపోయారు. ఈ విషయమై పార్టీ అధ్యక్షులు ని వివరణ కోరగా తనకే సమాచారం లేదని బదులిచ్చారు.

కలవకొండలో అన్నదానం

విశాలాంధ్ర-చిల్లకూరు: కలవకొండ శ్రీ లక్ష్మి నరసింహా స్వామి ఆలయంలో, శనివారం లింగవరం గ్రామానికి చెందిన కొట్టె రామమ్మోహన్ తమ దర్మపత్ని రేణుక జన్మదినం సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఆలయ దర్మకర్తల మండలి ఛేర్మన్ కందల ఆనందరావు పర్యవేక్షించారు. ఇవో కొమ్మలపూడి నవీన్ కుమార్ మాట్లాడుతూ దాతల సహకారం తో అన్నదానం ప్రతి శనివారం జరుగుతుంది అని , ఆసక్తి కలవారు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-చిల్లకూరు: దివంగత మహానేత, రైతులకు భరోసా ఇచ్చిన నాయకులు, తన పాదయాత్ర తో ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు తెచ్చి, 2004లో పార్టీ ని అధికారంలోకి తీసుకుని వచ్చిన ఒకే ఒక్కడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఇంకా జనంలో అమరుడై , సజీవంగా ఉన్నారనేందుకు నిదర్శనం గా , జాతీయ రహదారిపై కోట అడ్డరోడ్డు నెలబల్లి-రెట్టపల్లి సమీపంలో, వైఎస్సార్ కాంగ్రెస్ మండల కన్వీనర్ అన్నంరెడ్డి పరంధామి రెడ్డి ఆధ్వర్యంలో, శనివారం వారి కుటుంబం జగన్మోహన్ రెడ్డి ఓదార్పు యాత్రలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహం వద్ద రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

విశాలాంధ్ర- తిరుపతి :రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి గారు, నగర డెప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైస్సార్సీపీ శ్రేణుల సమక్షంలో స్థానిక నెహ్రూనగర్ లోని పడమటి వైస్సార్సీపీ పార్టీ కార్యాలయం వద్ద వైయస్ఆర్ గారి చిత్రపటానికి నివాళులర్పించి, ఆశయాలను ఆయన తనయుడు మన ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు కొనసాగిస్తున్నారని, బడుగు బలహీన మధ్యతరగతి కుటుంబాలకు వైస్సార్సీపీ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆసరాగా నిలుస్తోందని, ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, కార్యక్రమాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని కొనియాడారు. ఇందులో వైస్సార్సీపీ నగర అధ్యక్షులు పాలగిరి ప్రతాప్ రెడ్డి గారు, సీనియర్ నాయకులు దొడ్డారెడ్డి సిద్దా రెడ్డి గారు, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ గారు, స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, యువజన విభాగం నాయకులు, అనుబంధ విభాగల నాయకులు, వార్డు అధ్యక్షులు, కన్వీనర్లు, గృహసారదులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఒబెరాయ్ హోటల్‌కు సిఎం వర్చువల్ విధానంలో శంఖుస్థాపన

విశాలాంధ్ర- తిరుపతి : ఈ నెల 9న (నేడు) తిరుపతి పట్టణంలో ఒబెరాయ్ హోటల్ కు వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి శిలా ఫలకం ఆవిష్కరించి శంఖుస్థాపన చేయనున్న నేపథ్యంలో తిరుపతి జిల్లా జెసి డి కే బాలాజీ ఏర్పాట్లను శనివారం ఉదయం పరిశీలించి ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఈనెల 9న (నేడు) ఒబెరాయ్ గ్రూపు ఆఫ్ హోటల్స్ సంబంధించి కడప జిల్లా గండికోట నుండి వర్చువల్ విధానంలో తిరుపతి పట్టణంలోని ఏపీ టూరిజం శాఖ ట్రాన్స్పోర్ట్ ఆఫీస్ (పేరూరు - అలిపిరి రోడ్డు) దగ్గర సదరు హోటల్ కు కేటాయించబడిన స్థలంకు సంబంధించిన శిలా ఫలకంను గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరించి శంఖు స్థాపన చేయనున్నారని, ఈ నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు చేపడుతున్న ఏర్పాట్లలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.

రైతు బాంధవుడు వైయస్ఆర్ : చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - పాకాల : రైతు బాంధవుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. శనివారం పాకాల మండలంలోని దామల చెరువు హైస్కూల్ గేట్‌లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతిని ఘనంగా నిర్వహించారు. రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. భారీ కేకు కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడు తూ రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందని బలంగా నమ్మి రైతు రాజ్యాన్ని నెలకొల్పిన మహనీయుడు వైయస్సార్ అన్నారు. సుదీర్ఘ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలు తెలుసుకొని కష్టాలు తీర్చేందుకు ఆరోగ్యశ్రీ , ఫీజు రియంబర్స్ మెంట్ , 108 వాహనాలు వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై కాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అమెరికాలో చంద్రగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని కి ఘన సన్మానం... (ఫోటో 43)

టీడీపీ విజయానికి కలసికట్టుగా కృషి చేద్దాం: తానా పిలుపు

విశాలాంధ్ర - రామచంద్రాపురం : తెలుగువారందరికీ చంద్రబాబే ఆదర్శమన్న పులివర్తి నాని తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని గారిని అమెరికా ఫిలడెల్ఫియాలోని పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్‌లో తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) ఘనంగా సన్మానించింది. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గంలో పార్టీ గెలుపు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పులివర్తి నాని గారి కృషిని ప్రశంసిస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా తానా ప్రతినిధులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించేందుకు అందరం కలసికట్టుగా కృషి చేద్దామంటూ పిలుపునిచ్చారు. పులివర్తి నాని గారు మాట్లాడుతూ, ప్రపంచంలోని తెలుగువారందరికీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబే ఆదర్శమని చెప్పారు. ఆంధ్రులు అత్యంత ప్రతిభావంతులని కొనియాడారు. అమెరికాలో అనేక రంగాల్లో చక్కగా రాణిస్తున్నారని ప్రశంసించారు. భారత సంస్కృతీ సంప్రదాయాలు ఉన్నతమైనవని పులివర్తి నాని అభివర్ణించారు. క్రమశిక్షణకు మారుపేరు తెలుగువారన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే తెలుగువారి సంక్షేమానికి కట్టుబడి ఉంటుందన్నారు.

సూళ్లూరుపేటలో ఘనంగా వైయస్సార్ 74వజయంతి వేడుకలు

విశాలాంధ్ర - సుళ్లూరుపేట : సూళ్లూరుపేట పట్టణంలో దివంగత నేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74 వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు,ముందుగా బస్టాండ్ సెంటర్లోని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య , చెంగాళమ్మ ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్ర రెడ్డి,ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డిల చేతులు మీదుగా పూల మాల వేసి నివాళి సమర్పిం చారు , వైయస్ఆర్ అమర్ హై అంటూ నినాదాలు చేశారు, అనంతరం ఎమ్మెల్యే చాక్లెట్లు పంచి పెట్టారు,ఈ సందర్భముగా, బాలచంద్ర రెడ్డి మాట్లాడుతూ వైయస్ఆర్ వంటి మహా నేతలు రాష్ట్రానికి అవసరమని అన్నారు,ఎంపీపీ అనిల్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ ను ప్రజలు పూజించుకునే విదంగా ఆయన పాలన అందించారని అన్నారు, శాసనసభ్యులు మాట్లాడుతూ వైయస్సార్ ప్రవేశ పెట్టిన 108 ,104 ,ఆరోగ్యశ్రీ ,ఫీజు రీఎంబెర్మెంట్ వంటి పథకాలు తో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని అన్నారు అనంతరం స్థానిక వినాయకుని గుడి సెంటర్ లో ఉన్న వైయస్సార్ విగ్రహానికి కూడా ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి చేతులు మీదుగా పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు ,ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ లు చిన్ని సత్యనారాయణ,పోలూరు పద్మ, కౌన్సిలర్లు పముజుల విజయలక్ష్మి ,కొండూరు జనార్ధన్, పొన్న ముని ప్రసాద్, కో అప్షన్ సభ్యుడు కాళహస్తి బాబురావు, వైసీపీ నేతలు అల్లూరు రమేష్ రెడ్డి,చెన్నారెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి ,ఐతా శ్రీధర్,తుపాకుల ప్రసాద్, గోగుల తిరుపాల్, ముంగర అమరావతి,కాకి శ్రీరామమూర్తి, భగవాందాస్,బాబు రెడ్డి,పాలా మురళి, వంకా దినేష్, అలవల సురేష్, బద్దెపూడి మోహన్ రెడ్డి,మల్లి శ్రీనివాసులు,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

రాజన్న బాటలో వైఎస్ జగనన్న సంక్షేమ రాజ్యం: చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండె చప్పుడుగా నిలిచిన దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జోహార్ అంటూ చంద్రగిరి వైఎస్ఆర్సీపీ 2024 ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నివాళులు అర్పించారు. వైయస్ఆర్ 74వ జయంతి సందర్భంగా శనివారం చంద్రగిరి టవర్ క్లాక్ సమీపంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రజలు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నడుమ మోహిత్ రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర -చిత్తూరు: మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు చిత్తూరు నగరంలో ఘనంగా నిర్వహించారు. నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో తోపాటు వివిధ ప్రాంతాల్లో ఉన్న వైయస్ విగ్రహాలకు నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు జిల్లా పరిషత్ కార్యాలయంలోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఆముద పలువురు కార్పొరేటర్లు వైసిపి నేతలు పాల్గొన్నారు. అలాగే ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయేంద్ర రెడ్డి, రాష్ట్ర మొదలియార్ సంఘ అధ్యక్షులు బుల్లెట్ సురేష్ ఆధ్వర్యంలో కూడా నగరంలో వైయస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు నేతలు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో భోజనం పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు :గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో శనివారం వెంకయ్య స్వామి పీఠం గాలిపాలెం, మెడనూరు సురేష్ రెడ్డి, శాంతిల సహాయ సహకారాలతో మంచి రుచికరమైన భోజన వసతిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వాకాటి రామ్మోహన్రావు, టీచర్ రాధయ్య మామదూరు, వాచ్ షాపు రాము, కెఆర్ ఎం, కుమార్ నాయుడు,ఐటిఐ ప్రభాకర్, కృష్ణారెడ్డి, వృద్ధాశ్రమం నిర్వాహకురాలు కళ్యాణి పాల్గొన్నారు.

వెందోడు రైల్వేస్టేషన్‌లో రైళ్లు నిలపాలి

----- డిఆర్ ఎంకు వినతి -----

విశాలాంధ్ర-బాలాయపల్లి : మండలం లోని వెందోడు రైల్వేస్టేషన్‌లో రైళ్లు నిలపాలని బాలాయపల్లి ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి, వెంకటగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెందోటి మధు సూదన్ రెడ్డి, జయంపు సహకార సంఘం అధ్య క్షుడు వెందోటి కార్తిక్ రెడ్డిల ఆధ్వర్యంలో శనివారం గుంతకల్లు డి. ఆర్. యం వెంకటరమణా రెడ్డికి వెందోడు రైల్వేస్టేషన్ లో వినతి పత్రం అందజేశారు .ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2019 నుంచి వెందోడు రైల్వే స్టేషన్ లో రైళ్లు నిలపడం లేదని దీని వలన చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని డి. ఆర్. యం దృష్టికి తీసుకొని వచ్చారు.కరోనా వచ్చినప్పటి నుంచి వెందోడు రైల్వేస్టేషన్లో రైలు లు నిలపకపోవడంతో 40 గ్రామాలకు చెందిన విద్యార్థులు,ప్రజలు తీవ్రమైన అవస్థలు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకు వచ్చారు.ఇక ఉన్నత చదువులు చదవాలంటే గూడూరు, వెంకటగిరి పట్టణాలకు వెళ్లాలని రవాణా సదుపాయం లేక పదవ తరగతితోనే చదువులు ఆపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాకుండా యువత ఇక్కడ నుండి ఉపాధి కోసం ఉదయం గూడూరు పట్టణానికి వెళ్లి సాయంత్రం తిరిగి వచ్చేవాళ్ళని ఇప్పుడు రైళ్లు ఆపకపోవడంతో యువత నిరుద్యోగులు గా మిగిలి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో డి.అర్.ఎం మాట్లాడుతూ కృష్ణ,హౌరా ఎక్స్ప్రెస్ వెందోడు రైల్వేస్టేషన్ లో నిలపాలని ప్రతిపాదనలు పంపించిండం జరుగుతుందన్నారు.. సికింద్రాబాద్ రైల్వే బోర్డు నుంచి అనుమతులు వచ్చిన వెంటనే వెందోడు రైల్వేస్టేషన్లో రైళ్లు నిలిపేలా ప్రత్యేకమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో వెందోటి సునీల్ రెడ్డి, గున్నంరెడ్డి భాస్కర్ రెడ్డి, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు అధిక శాతంలో హాజరయ్యారు.

రోటరీ అసిస్టెంట్ గవర్నర్‌గా ప్రమాణ మయూరి శ్యామ్‌యాదవ్ స్వీకారం

విశాలాంధ్ర - గూడూరు : రోటరీ కోస్టల్ జోన్-2 గూడూరు రోటరీ మెయిన్ క్లబ్, గూడూరు రోటరీ వెస్ట్‌క్లబ్, కోట రోటరీ క్లబ్, నాయుడుపేట రోటరీ క్లబ్, సూళ్లూరుపేట రోటరీ క్లబ్ లకు 2023-24 నకుగాను రోటరీ అసిస్టెంట్ గవర్నర్ గా కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గాలో రొటేరియన్ డాక్టర్ శ్యామ్ సుందరరావు(మయూరి శ్యామ్ యాదవ్) శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. రోటరీ అంతర్జాతీయ డైరెక్టర్ ఇన్స్టాలేషన్ ఆఫీసర్ అణిరుధరాయ్ చౌదరి, మయూరి శ్యామ్ యాదవ్ లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో 3160 డిస్ట్రిక్ట్ గవర్నర్ మాణిక్ ఎస్. పవర్, పిడిజీలు బొమ్మిరెడ్డి సురేంద్రరెడ్డి, కొణిదల మునిగిరీష్, భరత్ కుమార్ రెడ్డి, ఒమ్మిన సతీష్ బాబు, శ్రీరామ్ మూర్తి, చిన్నప రెడ్డి, మణిలాల్ షా, తిరుపతి నాయుడు, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు, గూడూరు రోటరీ మెయిన్ అధ్యక్షుడు రామకృష్ణ స్వరూప్, కావలి రోటరీ అధ్యక్షుడు దినేష్, కార్యదర్శి మోహన్ రెడ్డి, కోస్టల్ సింహపురి జోన్ కోఆర్డినేటర్ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ తీర్థం పుచ్చుకున్న యువత

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని అశోక్ నగర్ లో శనివారం సాయంత్రం 50మంది యువకులకు కండువాలు కప్పి మాజీ శాసన సభ్యులుపాశిం సునీల్ కుమార్ టీడీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర జరిగేటపుడు యువత అధిక సంఖ్యలో పాల్గొని లోకేష్ బాబు పాదయాత్రకు మద్దతు తెలిపి విజయవంతం చేశారన్నారు. అదే స్ఫూర్తితో యువత అధిక సంఖ్యలో పార్టీ లో చేరారన్నారు. యువతకు ప్రతి సంవత్సరం మొదటి నెలలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చి యువతను మోసం చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. మహానాడులో టీడీపీ మినీ మ్యానిఫెస్టో విడుదల చేశారన్నారు. నిరుద్యోగ యువతకు ప్రతినెల 3 వేల రుపాయులు నిరుద్యోగ భృతి అందిస్తామని చెప్పారన్నారు. ఈ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాబోయే రోజులలో ఈ సైకో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి చంద్రన్న పాలనకు స్వాగతం పలకడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి అరవ శ్రీనివాసులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకుని శనివారం గూడూరు ఏరియా హాస్పిటల్ లో రోగులకు, బాలింతలకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజా బంధుగా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ ఆశయాలకు అనుగుణంగా పాలన చేస్తున్నాని కొనియాడారు.

కవితల పోటీలలో బహుమతి

విశాలాంధ్ర- తిరుపతి : కెనడా దేశ తెలుగు తల్లి పత్రిక 2023 సం. రానికి నిర్వహించిన కవితల పోటీలలో బహుమతి పొందిన పేరూరు బాలసుబ్రమణ్యంను తెలుగు భాషోద్యమ సమితి కార్యవర్గం ఈ రోజు సాయంత్రం కరకంబాడి రోడ్ లోని బ్యాంక్ కాలనీ సమావేశ మందిరంలో ఘనంగా సత్కరించారు.

ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు: మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మున్సిపల్ బస్టాండ్ నందు వైయస్సార్ విగ్రహం ఎదుట మున్సిపల్ చైర్మన్ హలీం భాష ఆధ్వర్యంలో అలాగే మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేసి పార్టీ నాయకులు కార్యకర్తలు ఒకరు పంచుకొని తినిపించుకోవడం జరిగింది వైయస్ విగ్రహమునకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం పట్టణంలోని నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ హలీం భాష మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తీసుకుని వచ్చి పేదల అభివృద్ధికి పాటుపడిన డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు ఆయన పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందడం జరిగిందన్నారు ఆయన పెట్టిన పథకాల్లో నేడు కూడా ఆరోగ్యశ్రీ 108 ఫీజ్ రిమర్స్మెంట్ ఉచిత విద్యుత్ లాంటి పథకాలు ప్రజలకు అందుతున్నాయి అన్నారు అలాంటి మహోన్నత వ్యక్తి అడుగుజాడల్లో నేటి సమాజం నడవాలని కోరుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు కౌన్సిలర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు కళామందిరం ప్రథమ వార్షికోత్సవం

విశాలాంధ్ర- పలమనేరు : తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో సొంత నిధులతో సాయి గార్డెన్‌లో నిర్మించిన కళామందిరం ప్రథమ వార్షికోత్సవాన్ని ఆదివారంనిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు పి తులసీనాదంనాయుడు తెలిపారు. గత సంవత్సర కాలంలో కళామందిరంలో 75 కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమాలకు నాలుగు రాష్ట్రాల నుండి ప్రముఖులతో పాటు ప్రతినిధులు హాజరై విజయవంతం చేశారన్నారు. నేడు జరిగే వార్షికోత్సవానికి చిత్తూరు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ప్రభాకర్ రెడ్డి, చిత్తూరు అదనపు ఎస్పి సుధాకర్, ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. గౌరవ అతిథులుగా ఒంగోలు నుంచి తేళ్ల అరుణ నూనె అంకమ్మరావు కర్నూలు నుంచి డాక్టర్ హరికృష్ణతో పాటు పలమనేరు బాలాజీ,డాక్టర్ రాజేందర్ రెడ్డి, సీతారామయ్యలు పాల్గొంటున్నారన్నారు. 16 మందికి వార్షికోత్సవ పురస్కారాలు వివిధ భాష పోటీలలో గెలుపొందిన 50 మంది విద్యార్థులకు బహుమతులుఅందించనున్నట్లు తెలిపారు. తెలుగు భాషాభిమానులు అందరూ విచ్చేసి విజయవంతం చేయాలన్నారు.

టీటీడీ వెబ్సైట్లో ఆలయాల సమాచారం : జేఈవో

విశాలాంధ్ర- తిరుపతి : టీటీడీ వెబ్సైట్లో స్థానిక ఆలయాలు, అనుబంధ ఆలయాల సమాచారం అప్లోడ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని జేఈవో వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన ఆలయాల డెప్యూటీ ఈవోలు ఇతర అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆలయాల సందర్శనకు వచ్చే భక్తుల సౌలభ్యం కోసం ఆయా ఆలయాల స్థల పురాణం, దూరం, వీటికి సంబంధించిన సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఆలయాల విశిష్టతపై వివిధ బాషల్లో సంక్షిప్త సమాచారం పొందుపరచాలన్నారు. ఇందుకోసం ఐటీ, పిఆర్వో విభాగాలతో సమన్వయం చేసుకుని త్వరలో వెబ్సైట్లో ఆలయాల సమాచారం, సేవలు, దర్శన వేళలు ఆలయాల్లో భక్తులకు ఉన్న సదుపాయాలు తదితర విషయాలన్నీ పొందుపరచాలని వీరబ్రహ్మం సూచించారు.

ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

- చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

విశాలాంధ్ర - రామచంద్రాపురం : చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలందరికీ ఆరోగ్య వంతమైన జీవితాన్ని అందించాలన్న తపనతో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రతి గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసారు ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ పాల్గొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎమ్మెల్యే తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పిలుపునిచ్చారు వైద్యశిబిరంలో పాల్గొన్న ప్రజలను ఆరోగ్య పరిస్థితిలను అడిగితెలుసుకున్నారు వైద్యులను వచ్చిన ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని అనంతరం ఇందులో భాగంగా పరీక్షల అనంతరం వారి ఆరోగ్య నివేదికల ఆధారంగా బాధితులకు శనివారం సొరకాయల పాళ్యం, కమ్మపల్లి సచివాలయం పరిధిలో మెడికల్ కిట్లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల ఆరోగ్యమే పరమావధిగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ రక్త పరీక్షలు, గుండె సంబంధిత పరీక్షలు చేయించుకున్న విషయాన్ని గుర్తు చేశారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు నిరంతరంగా సేవ చేసేందుకు అవకాశం మా అన్నయ్య మోహిత్ రెడ్డి కి కల్పించాలని ఈ సందర్భంగా హర్షత్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, అధికారులు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా



13న స్థానిక సంస్థల్లో ఖాళీ స్థానాలకు ఎన్నికలు

విశాలాంధ్ర- చిత్తూరు: జిల్లాలో స్థానిక సంస్థల్లో ఖాళీ స్థానాలకు ఈనెల 13వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నారు. మండల పరిషత్ అధ్యక్షులు, వైస్ ఎంపీపీలు, కో ఆప్షన్ సభ్యులు, ఉప సర్పంచ్ ఖాళీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. జిల్లాలో రామకుప్పం మండల పరిషత్ అధ్యక్ష ఎన్నికలు, మరో 8 చోట్ల వైస్ ఎంపీపీ లు, మూడు చోట్ల కో ఆప్షన్ సభ్యులు , 12 పంచాయతీల్లో ఉప సర్పంచ్ పదవులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. రామకుప్పం ఎంపీపి స్థానానికి గతంలో నోటిఫికేషన్ ఇచ్చి నా ఎన్నిక వాయిదా పడింది. అలాగే విజయపురం వైస్ ఎంపీపీ దశరథి ఇటీవల 1998 డీఎస్సీ అర్హత సాధించడంతో వైస్ ఎంపీపీ పదవికి రాజీనామా చేయడంతో ఈ వైస్ ఎంపీపీ స్థానిక కూడా ఎన్నిక అనివార్యమైంది.

ఘనంగా రైతులకు సన్మానం

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు మండలంలోని ఇరిగేషన్ ఆఫీసు పక్కన గలవిశ్రాంతి ఉద్యోగి అయిన అబ్బూరి తాతయ్య భారతీయ జనతాపార్టీ పలమనేరు పట్టణ అద్యక్షులు వారి స్వగృహమునందు శనివారం మధ్యాహ్నం రైతు దినోత్సవం సందర్భంగా20 మంది పైగా రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రైతు నేత ఉమాపతినాయుడు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు నేత ఉమాపతినాయుడు మాట్లాడుతూ...ైతులందరికీ ఏడాదికి ఒకసారి పండుగలా వచ్చే రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని మనమందరం ఈ ఒకరోజున రైతులందరికీ సెలవు దినంగా పరిగణించి దినోత్సవాన్ని రైతులందరూ ఘనంగా నిర్వహించారు. రైతులు వ్యవసాయ రంగంలో రాత్రి పగలు ఎండా వాన ఇవేమీ లేవు ఎప్పుడు నిరంతరం వ్యవసాయం మీదే ఆధారపడి రిటైర్మెంట్ లేకుండా రక్తం చిందించి కాయకష్టంతో పొలంలో పంటలు పండిస్తేనే దేశ జనాభాలకుఒకరోజు కూడా పస్తులేకుండా కడుపునిండా ఆహారాన్ని అందిస్తున్నది అన్నథాతలే అటువంటి అన్నథాతలకు ఎంత సేవచేసినా తీరని రుణం అటువంటి అన్నథాతలు ఈరోజు కాయ కష్టం చేసి పండించిన పంటలకు తగిన గిట్టుబాటు ధరలు లేక నిరుత్సాహ పడి అప్పులపాల వుతున్నారు. మరికొందరు ఈ వ్యవసాయమే వద్దని వ్యవసాయ భూములను బీడుభూములుగా వదిలేసి కుటుంబ పోషణ కొరకు ప్రక్క రాష్ట్రాలకు వలసలు వెళుతున్నారు. ఇదేవిధంగా అందరూ వ్యవసాయాన్ని మానేస్తే దేశ జనాభాలకు ఆహర ఉత్పత్తులు ఎక్కడినుండి వస్తాయని అన్నారు .ముఖంగా రైతులు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది. రైతులకు ఎప్పుడూ నిరంతరం వ్యవసాయం తప్పా వయస్సు పై బడినా గాని రిటైర్మెంట్ అనేది లేక శ్రమజీవులై ఈ వ్యవసాయమే రైతు కుటుంబాలకు జీవనాదారంఎప్పుడూ రైతులే ప్రతి పల్లెకు పట్టుకొమ్మలు దేశానికి రైతే వెన్నెముక అలాంటి రైతులకు సరైన గిట్టుబాటు ధరలు లేక అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడు తున్నారు. ఇలాంటి వారిని ప్రభుత్వాలు గురించి ఆత్మహత్యలు నివారించి రైతు కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.అనంతరం పలమనేరు బీజేపీ పట్టణ అధ్యక్షులు అబ్బూరి తాతయ్య మాట్లా డుతూ... రైతు దినోత్సవం సందర్భంగా రైతులు నిరంతరం వ్యవసాయమే అందరికీ అనేరకాలా వెసులుబాటు ఉంటుంది ఒక రైతులకు మాత్రం లేదని అదేవిధంగా దేశానికి కడుపునిండా అన్నం పెట్టి ఆదుకునే ఇలాంటిరైతులకు మా స్వగృహంలో ఇక్కడికి విచ్చేసిన రైతు సోదరులందరికీ శు బాబివందనలు తెలిపారు. ఇలాంటి రైతులను ప్రభుత్వం గుర్తించి రైతాంగానికి కావలసిన అనేకరకాల సహాయ సహకాలను అందించాలని కొనియాడారు. అనంతరం అక్కడికి వచ్చిన 20 మంది రైతులకు పూల హారాలు వేసి శాలవాలు కప్పి ఘనంగా తాతయ్య నాయుడు సన్మానించారు. ఆయనకు రైతులందరూ కృతజ్ఞతలు తెలియజేశారు.

అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - పలమనేరు : నియోజకవర్గంలోని డాక్టర్ వైయస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ను ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ రైతు దినోత్సవం పురస్కరించుకొని ల్యాబ్ ప్రారంభించారు. వైయస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ విత్తనాలు ఎరువులు, సి ఏ డి డి ఎల్ టెస్టింగ్ పరీక్ష కేంద్రము ఈ ల్యాబ్ నందు వ్యవసాయ శాఖ తరపున ఇద్దరూ ఏ ఈ ఓ లు, ఏవో, ఏడిఏ, పశుసంవర్ధక శాఖ తరపున ఇద్దరూ ల్యాబ్ టెక్నీషియన్లు ఏ డి హెచ్ తమ విధులను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ సెక్రటరీ వి సంజీవ్ కుమార్, మార్కెటింగ్ సి ఓ ఎం ఐ హెచ్ ఈ ఈ డైరెక్టర్ బాబు, ఆత్మ చైర్మన్ గోవింద రెడ్డి, వ్యవసాయ ఏ డి ఓ లు అన్నపూర్ణాదేవి,శివకుమార్, పశుసంవర్ధక అధికారి ఏ డి హెచ్ రవికుమార్, ఏఈ పోలీస్ హౌసింగ్ తేజస్వర రెడ్డి, ఏవో సంధ్య, ఏ ఈ ఓ లు రైతు భరోసా కేంద్రం సిబ్బంది. ప్రకృతి వ్యవసాయ కేంద్రం సిబ్బంది. కాంట్రాక్టర్ వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం ఎంపీడీవో ఆర్చి వద్ద ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎంపీపీ లతబాలాజీ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రైతులకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేసిన యుగపురుషుడు రాజశేఖర్ రెడ్డి అని పేర్కొన్నారు. ఫీజు రియంబర్స్ విద్యార్థులకు అమలు చేసిన ముఖ్యమంత్రిగా నిలిచిన గొప్ప వ్యక్తి అని వివరించారు. అనంతరం 74వ జయంతిని పురస్కరించుకొని కేక్ ని కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ శేఖర్ రాజు,రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి ధనంజయరెడ్డి, స్థానిక సర్పంచ్ ధనంజయ వర్మ, మండల గృహ సారుదుల కన్వీనర్ పురంధర్ , మండల కో ఆప్షన్ మెంబెర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కృష్ణ యాదవ్, వైస్ ఎంపీపీ మణెమ్మ, సింగల్ విండో అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి, ఎంపిటిసి శ్రీనివాసులు రెడ్డి, శేషాద్రి, సుబ్రహ్మణ్యం, పురుషోత్తం రాజు,పద్మనాభ శెట్టి,తదితరులు పాల్గొన్నారు.

గంజాయి స్వాధీనం - 6మంది అరెస్ట్

విశాలాంధ్ర - పలమనేరు : గంజాయి స్వాధీనం 6 మంది అరెస్ట్ చేసిన సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది. డీఎస్పీ సుధాకర్‌రెడ్డి, పలమనేరు కార్చున్ సీఐ చంద్రశేఖర్ కథనం మేరకు వివరాలు ఇలా... పలమనేరు పట్టణ సమీపంలోని ఆంజనేయ స్వామి గుడి వద్ద గంజాయి విక్రయిస్తున్నారని సమాచారం లో భాగంగా సీఐ చంద్రశేఖర్ ఎస్సై సుబ్బారెడ్డి వారిని పట్టుకొని విచారించగా వారి వద్ద 10 కేజీల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగింది. సుమారు దాని విలువ 2,80వేలు ఉంటుందన్నారు. గంజాయి విక్రయిస్తున్న వారు గంట వెంకటేశ్వర్లు వయసు(38) సంవత్సరాలు గంట భాగ్యమ్మ వయసు(31) సంవత్సరాలు చిరంజీవి వయసు (28) సంవత్సరాలు ఎస్ ఆర్ జబ్బార్ వయసు (39) సంవత్సరాలు ఎల్ ఎస్ యాసిన్ వయసు (23)సంవత్సరాలు వీరందరూ వైజాగ్ వెళ్లి అక్కడ రైల్వే స్టేషన్ వద్ద మరో కొంతమంది వీరికి గంజాయిని విక్రయించేవారు. వారిని కూడా త్వరలో పట్టుకొని అరెస్ట్ చేయడం జరుగుతుందని పోలీసులు తెలిపారు. గంజాయి 25 గ్రాములు 50 గ్రాములు చొప్పున ఒక్కో ప్యాకెట్ లో నింపి దానిని రూ 500 రూ ?1000 కు టౌన్ లో యువకులకు విక్రయించేవారు. వీరందరిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు పోలీసులు తెలిపారు. ఇందులో ప్రతిభ కనబరిచిన క్రైమ్ పార్టీ సిబ్బంది ఏఎస్ఐ శ్రీనివాసులు నాయుడు, కానిస్టేబుల్ అల్లావుద్దీన్, ప్రకాష్ నాయుడు, అశోక్, మరి కొంతమందిని డీఎస్పీ సుధాకర్ రెడ్డి,సీఐ చంద్రశేఖర్ అభినందించారు.

సిపిఎస్, జిపిఎస్ రద్దుచేయాలి

---- కలెక్టరేట్ ఎదుట ధర్నా ----

విశాలాంధ్ర -చిత్తూరు: సిపిఎస్,జిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ శనివారం చిత్తూరు కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా అధ్యక్షులు సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు తాము అధికారంలోకి రాగానే సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారని, అయితే జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్న సిపిఎస్ రద్దు చేయకపోగా జిపిఎస్ అనే దుర్మార్గమైన పథకాన్ని అమలుకు సన్నాహాలు చేయడం దారుణం అన్నారు. 40 లక్షల సిపిఎస్ ఉపాధ్యాయ ఉద్యోగుల ప్రతినిధి అయిన ఏపీ సీపీఎస్ఈఏ రాష్ట్ర నాయకత్వంతో చర్చించకపోగా కేవలం జేఏసీ నాయకుల తో చర్చించి జిపిఎస్ అమలుకు సన్నాహాలు చేయడం శోచనీయమన్నారు . వెంటనే ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయ ఉద్యోగులు పాల్గొన్నారు.

అనుమానితులను పోలీసులకు అప్పగించిన గ్రామస్తులు

విశాలాంధ్ర- వెదురుకుప్పం: మండలంలోని ఎగువ పల్లాలు గ్రామం పరిధిలో ముగ్గురు అనుమానితులను గ్రామస్తులు స్థానిక పోలీసులకు శనివారం అప్పగించారు.స్థానికులు అందించిన కథనం మేరకు మండలం లోని ఎగువ పల్లాలు గ్రామ పరిధిలో మోటార్లు,బిందెలు తదితరులు దొంగలించుకుని వెళ్లే వారు అని ముగ్గురు అను మానితులను గ్రామస్తులు చుట్టుముట్టేశారు. తమి ళనాడు వాసులు గా గుర్తించినట్లు చెప్పారు.స్థానిక పోలీసులకు సమా చారం ఇచ్చారు.గ్రామానికి చేరిన పోలీసులు అనుమానితుల నుంచి వివరాలు సేకరించి పోలీసు స్టేషన్ కు తరలించారు.వారు ఉపయో గించిన ఆటో ను గ్రామస్తులు పోలీసులకు అప్పగించారు.గ్రామస్తులు పోలీసులకు చర్యలకు తీసుకోవాలని పిర్యాదు చేసినట్లు తెలిపారు.

పేదల పెన్నిధి డాక్టర్ వైయస్సార్

------ ఘనంగా 74వ జయంతి వేడుకలు ------

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరు లోని వైయస్సార్ విగ్రహం వద్ద శనివారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు జెడ్పిటిసి మురళీధర్ ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ ప్రవేశపెట్టిన సత్యం పథకాల ద్వారా ఆయన రాష్ట్ర ప్రజల హృదయాల్లో శిష్యుల స్థానం సంపాదించుకు న్నారని అన్నారు. మహా నాయకుడు ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. మహనీ యుడు వైయస్సార్ ఆర్ ఎగ్గిరి పథకాన్ని ప్రవేశపెట్టి లక్షలాది పేదలకు దేవుడయ్యారని కొనియాడారు. ఫీజు రీయింబర్స్మెంట్ ద్వారా రాష్ట్రంలో ఉన్నత విద్యను ప్రోత్సహించిన విద్యాదాత వైయస్సార్ అని అన్నారు. తండ్రికి తగ్గ తనయుడుగా సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి మరింత సంక్షేమాన్ని జోడించి ప్రజల విశ్వాసాన్ని చెరకుంటున్నారని స్పష్టం చేశారు. అనంతరం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసిన నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. వైయస్సార్ అమర్ రహే అం టూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎస్. ఏ షూకూర్, నటరాజ ,ఉషా నరసింహులు, ఎంపీ టీసీరెడ్డిఅహ్మద్, మంజుల మునస్వామి, నాయకులు నాదముని రెడ్డి, గోవిందరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు ,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రొంపిచర్లలో ఘనంగా వైఎస్సార్ జయంతి

విశాలాంధ్ర - రొంపచెర్ల : మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేదు కలను రొంపిచెర్లలో వైఎస్ఆర్సిపి కార్య కర్తలు ఘనంగా నిర్వహించారు.రొంపిచెర్ల గ్రామపంచాయతీ ఆవరణములో సర్పంచ్ రాయచోటి ఇబ్రహీంఖాన్ ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని కేకును జడ్పిటిసి రెడ్డిశ్వర్ రెడ్డి కట్‌చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి రెడ్డిశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఏపీలో ప్రస్తుతం మహానేత వైయస్ పాలన కొనసాగుతుందన్నారు. వై ఎస్ అడుగుజాడల్లో సీఎం జగన్మోహన్ రెడ్డి నడుస్తున్నారని తెలిపారు.పేదల కోసం ప్రత్యేకంగా కృషిచేస్తున్నారని ఆయన అన్నారు. ప్రజలందరూ వైఎస్ఆర్సిపి కి అండగా ఉండాలని కోరా రు. అనంతరం స్వీట్లు చాక్లెట్లు పంపిణీ చేశారు. సుమారు 300 మందికి అల్పాహారాన్ని సర్పంచ్ ఇబ్ర హీంఖాన్ అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు చెంచు రెడ్డి,విజయ శేఖర్ బాబు, కరీముల్లా, శ్రీనాథ నాయుడు, లక్ష్మయ్య, చిన్న నాగరాజ,బాలాజీ,దినేష్,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైయస్ ఆర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - రామకుప్పం : దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి జన్మదినాన వేడుకలను మండల వ్యాప్తంగా వైసీపీ శ్రేణులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జరుపు కున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వైయస్ ఆర్ సర్కిల్ వద్ద మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి కో కన్వీనర్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి బాణా సంచా కాల్చి భారీ కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా అన్న దాన కార్యక్ర మం ఏర్పాటు చేశారు కార్యక్రమంలో ఎంపిపి సుబ్రహ్మణ్యం మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మురళి వైస్ సర్పంచ్ ఏజాజ్ మండల కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా సర్పంచులు రాజగోపాల్ సికిందర్ ఆనందప్ప మరియు తజమ్ముల్ అబ్దుల్లా యశ్వంత్ రెడ్డి మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పాడి పశువుల్లో బ్రూసెల్లోస్ వ్యాధి నివారణకు టీకాలు

- మండల పశు వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్ వెల్లడి

విశాలాంధ్ర - చౌడేపల్లి : పాడి పశువుల్లో వ్యాప్తి చెందుతున్న బ్రూసెల్లోస్ వ్యాధి నివారణకు టీకాలు వేస్తున్నట్లు చౌడేపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్ పేర్కొన్నారు.శనివారం మండలంలోని గాజులవారిపల్లెలో సర్పంచ్ ఆధ్వర్యంలో బ్రూసెల్లోస్ వ్యాధి నివారణకు పశువులకు టీకాలు వేశారు.ఇందులో భాగంగా వైయస్సార్ పశుభీమా,పశు పోషణ,పశు ఆరోగ్యంపై పాడి రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ 4 నుండి 8 నెలల వయస్సు ఉన్న ఆడదూడలకు ఈ టీకాలు వేయాలన్నారు.ఈనెల 20వ తేదీ వరకు ఈ టీకాలు వేసే కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.బ్రూసెల్లోస్ వ్యాధి బారిన పడిన పశువుల్లో గర్భకోశ వ్యాధులు వస్తాయన్నారు.ముఖ్యంగా ఈసుకుపోవడం (అబార్షన్స్),కట్టు నిలవకపోవడం,పశువులు గొడ్డుబోతుగా మారడం వంటి వాటి బారినపడే అవకాశం ఉందన్నారు.కావున పాడి రైతులు పశువులకు కృత్రిమ గర్భోత్పత్తి మాత్రమే చేయించుకోవాలని మరియు 4 నుంచి 8 నెలల వయసున్న ఆడదూడలకి తప్పకుండా బ్రూసెల్లోస్ వ్యాధి నివారణ టీకాలు వేయించాలని,రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

రాజనాల బండ మహత్యం - దొంగలించబడ్డ సెల్ ఫోన్ ప్రత్యక్షం

విశాలాంధ్ర - చౌడేపల్లి : సత్యప్రమాణాలకు నెలవైన పుంగునూరు నియోజకవర్గం,చౌడేపల్లి మండలం, రాజనాల బండ మహత్యం మరోసారి రుజువయింది.చౌడేపల్లె మండలం,దిగువపల్లి పంచాయతీ,సింగరేపల్లెకి చెందిన చిన్నగంగులప్ప కుమారుడు ఎం.జనార్దన్ సెల్ ఫోన్ జూన్ 27వ తేదీ పోయింది.చుట్టుప్రక్కల వారిని అడుగగా తమకు తెలియదని సమాధానం ఇచ్చారు. దీంతో జులై 01వ తేదీన రూ.1116 డబ్బులు కట్టి రసీదు తీసుకొని రాజనాల బండపైన పెద్దప్రమాణం చేయాలని నిర్ణయించుకున్నాడు.ఇదిలా ఉండగా నేడు అనగా 8వ తేదీ శనివారం సత్య ప్రమాణము చేయాలని చుట్టుపక్కల వారికి గ్రామస్తులకు తెలియజేశాడు.దీంతో శుక్రవారం రాత్రి ఒంటిగంట సమయంలో ఇంటి ముందర గడప మీద ప్రత్యక్షమైంది.సెల్ ఫోను విలువ సుమారు 18 వేల రూపాయలు దొరికింది.అందుకు కుటుంబ సభ్యులు అందరూ కలిసి రాజనాల బండ శ్రీవీ రాంజనేయ స్వామి మరియు శ్రీలక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానమునకు విచ్చేసి అభిషేకం చేయించుకుని ముక్కుబడి చెల్లించుకొని వెళ్లినట్లు అర్చకులు తెలిపారు.తరతరాలుగా రాజనాల బండపై ప్రజలకు ప్రగాఢ నమ్మకం కలిగి ఉన్నారు.దొంగతనాలు,తప్పుడు మాటలు చెబితే ఇక్కడికి సత్య ప్రమాణాలకు రసీదు చెల్లించు కోవడం ఆనవాయితీ.దొంగలకు,తప్పుడు మనుషులకు రాజనాల బండ అంటే వణుకు ప్రజల విశ్వాసం.

రానున్న ఎన్నికల్లో 175 స్థానాల్లో విజయం మాదే

విశాలాంధ్ర - వి. కోట : దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి 74 వ జయంతి సందర్భంగా శనివారం స్థానిక వైఎస్సార్ సర్కిల్ లో శాసన సభ్యుదు ఎన్.వెంకటేగౌడ, ఎంపిపి యువరాజ్, వైస్ ఎంపిపి తమీం ఖాన్ లు వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ముఖ్య మంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి జయంతిని పురస్కరించుకుని బెంగళూరు నుండి వైఎ స్సార్ ఐటీ వింగ్ అలాగే సోషియల్ మీడియా సభ్యులు సుమారు 175 వాహనాల్లో బెంగుళూరు నుండి వి.కోట చేరుకున్నారు. స్థానికఎమ్మెల్యే వెంకటేగౌడ తో కలసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం కడప మాదే కుప్పం మాదే... రానున్న ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాలు మావే అంటూ నినాదాలు చేసుకుంటూ వాహనాల ర్యాలీ తో కుప్పం వెళ్లారు. ఈ సంద ర్భంగా బెంగళూరు ఐటీ వింగ్, సోషియల్ మీడియా బృందానికి శాసనసభ్యులు ధన్యవాదాలు తెలుపు తూ రానున్న ఎన్ని కలలో యువత ప్రధాన పాత్ర పోషించనుందని ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేర్చి సంక్షేమ పథకాలతో తన ఆశయాలను పూర్తి చేస్తారని అన్నారు. అనంతరం భారీ కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలగురునాద్, రాష్ట్ర కార్యదర్శి వి.ఎన్. నాగరాజు, వైస్ ఎంపిపిలు లక్ష్మణ్ రెడ్డి, డా, తమీం ఖాన్, పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎం. ఆర్. ఆంజనే యులు, వి. కోట మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ అక్బల్ బాష, సర్పంచులు శ్రీనివాసులు, సుభాష్, ఇంద్రేష్, దామోదర్, జయప్ప,ఎంపీటీసీలు మురుగేష్, కమల్, నారాయణ స్వామి, హరిష్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గోపిరెడ్డి, రెస్కో డైరెక్టర్ భూపతి, మండల సచివాలయాల కన్వీనర్ కిషోర్ రెడ్డి, వి. కోట ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి చైర్మన్ అమర్నాథ్, తదితరులు పాల్గొన్నారు.

గోనుమాకులపల్లిలో గడప గడపకూ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - వి. కోట : మండలంలోని గోనుమాకులపల్లి పంచాయతీ లో శనివారం స్థానిక ఎమ్మెల్యే ఎన్. వెంకటేగౌడ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కేంద్రం గోనుమాకులపల్లి, తెట్టు, నామాలవంక, మర్రి మాకులపల్లి గ్రామాల్లోని ప్రతి గడపకూ వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లబ్ధిదారులకు అందించిన సంక్షేమ ఫలాల బ్రోచర్ లను అందజేశారు. లబ్ధిదారులకు ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని కోరారు. సమస్యలు లేవనే సమాధానాలతో సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి యువరాజ్, వైస్ ఎంపిపి లక్ష్మణ్ రెడ్డి, డా, తమీం ఖాన్, పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, మాజీ ఛైర్మన్ ప్రహ్లాద, సర్పంచులు సుభాష్, దామోదర్ ఎంపీటీసీ సంపూర్ణ చిదంబరం, మురుగేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్లను నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర -బంగారుపాళ్యం: రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ వీళ్లను నిర్మించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు అన్నారు .శనివారం బంగారుపాళ్యం మండలంలోని తక్కువ వారి పల్లె సచివాలయం వద్ద దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా ఆ గ్రామ పంచాయతీకి చెందిన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ ఎం బి కుమార్ రాజా ,జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి ,జడ్పిటిసి సోమశేఖర్, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి సర్పంచ్ వాణి ప్రియ , ఎంపీటీసీ లు హేమచంద్ర, షబీన చాను, నాయకులు కిషోర్ కుమార్ రెడ్డి, సురేంద్ర ,మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సదుంలో వైఎస్ఆర్ జయంతి

విశాలాంధ్ర - సదుం : సదుంలో వైస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వై స్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మరియు అయన చిత్ర పటానికి మాల వేశారు. ఈ కార్యక్రమం లో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, జెడ్పిటిసి సోమశేఖర్ రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం లో కేకు కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. అలాగే స్థానిక హాస్పెటల్ లో రోగులకు రొట్టె, పండ్లు పంపిణీ చేసారు.

ఐరాలలో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - ఐరాల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వై.యస్. రాజ శేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఐరాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.. వైయస్ రాజశే ఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఐరాల మండల ఎంపీడీవో కార్యాలయం దగ్గర ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర నిర్వహించడం జరిగింది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన జయంతిని పురస్కరించుకుని అక్కడికి విచ్చేసిన వారికి స్వీట్స్ చాక్లెట్లు పంచి పెట్టారు. తదుపరి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర నుంచి దాదాపు 100 బైకులతో ర్యాలీగా ఐరాల వరకు వెళ్లడం జరిగింది. ఐరాల మండల కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను మండల కన్వీనర్ బుజ్జి రెడ్డి ఆవిష్కరించారు. తర్వాత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి పురస్కరించుకొని భారీ కేక్ కట్ చేశారు. టపాకాయలు కాల్చి జయంతి వేడుకలను ఘనంగా నిర హించడం జరిగింది. తర్వాత ఐరాల మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఆయనకు నివాళులర్పించి తర్వాత ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐరాల మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ బుజ్జి రెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఫోటో ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిలో పెట్టుకొని ఉన్నారని అందుకు కారణం ఆయన చేసిన మంచి పనులేనని తెలియజేశారు. అలాగే రైతు బాగుండాలని దేశంతో రైతు కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా పావలా వడ్డీ తీసుకొచ్చారని , రైతు రుణమాఫీ చేసిన ఏకైక ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలియజేశారు. పేదవాడు పెద్ద చదువులు చదవడానికి కూడా భయపడే రోజుల్లో ఫీజు రియంబర్స్మెంట్ తీసుకువచ్చి పేదవాడు కూడా గొప్ప చదువు చదివే లాగా చేసిన మహానుభావుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని , కార్పొరేట్ హాస్పిటల్‌లో వైద్యం చేసుకోలేని పరిస్థితుల్లో ఉన్న ప్రతి ఒక్కరికి ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేసుకునేలాగా చేసిన గొప్ప మహానీయుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐరాల మండల ఎంపీపీ మోహన్, వైస్ ఎంపీపీ లు నిత్య సురేష్ రెడ్డి, రోజా ప్రభాకర్ రెడ్డి, వైయస్సార్సీపి సీనియర్ నాయకుల ముదిగోళం సురేందర్ రెడ్డి, చిగరపల్లి గణేష్ ప్రసాద్ రెడ్డి, వైయస్సార్సీపి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ధన చంద్రారెడ్డి, 35యర్లం పల్లి ఎంపీటీసీ లతా రాజేష్ రెడ్డి, ఐరాల ఎంపిటిసి మమతా సురేంద్ర యాదవ్, సింగల్ విండో చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, లోకనాథరెడ్డి,ఓబుల్ రెడ్డి,నియోజకవర్గ బీసీ సెల్ కన్వీనర్ శేఖర్, మండల సచివాలయ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, కాణిపాకం సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, ఐరాల మండల ఎస్సీ సెల్ కన్వీనర్ ధనుంజయ, మండల సేవాదళ్ కన్వీనర్ బ్రహ్మ తేజ, మండల స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు ఢిల్లీ ప్రతాప్, మునస్వామి రెడ్డి, సురేష్ రెడ్డి,ఆదినారాయణ రెడ్డి, రవి రెడ్డి, మల్లికార్జున, నాగవాండ్లపల్లె సర్పంచ్ శ్రీనివాసులు, ఎర్రేపల్లి ఉపసర్పంచ్ సదాశివ, ప్రసాద్, మురళి, కేశవులు, సోషల్ మీడియా కన్వీనర్ యశ్వంత్, కోఆప్షన్ మెంబర్ హారున్ భాష, నవాజ్, మరియు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భవిష్యత్తుకు గ్యారెంటీ టిడిపి

అడుగడుగునా బ్రహ్మారథం పట్టిన ప్రజలు టిడిపి కార్యకర్తలు

టీడుకో ఇండ్లను ప్రాజెక్టును పరిశీలించిన నేతలు

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తు గ్యారెంటీ చైతన్య రథయాత్రను టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా రాజంపేట పరిధిలో భవిష్యత్తు గ్యారెంటీ చైతన్య రథయాత్ర శనివారం రోజున పుంగునూరు నియోజకవర్గంలోకి ప్రవేశించడంతో నియోజవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నియోజవర్గ పరిధిలోని నాయకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా పార్టీ అభిమానులు భారీగా తరలివచ్చి మండలంలోని గుడిసబండ గ్రామ సమీపాన ఘన స్వాగతం పలకడం జరిగింది అక్కడి నుండి పుంగునూరు పట్టణ పరిధిలో బస్సు యాత్ర సాగుతూ పట్టణంలోని పేద ప్రజలకు ఇవ్వడానికి టిడిపి అధికారంలో ఉన్నప్పుడు నక్క బండ ప్రాంతంలో ఏర్పాటు చేసిన టిడుకో ఇండ్లను పార్టీ నేతలు పరిశీలించి వైయస్సార్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అయినా వాటిని పూర్తి చేసి ప్రజలకు ఇవ్వలేదని ఆరోపించడం జరిగింది అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ కూడలికి చేరుకొని ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రజలకు అభివాదం చేయడం జరిగింది అదేవిధంగా మదనపల్లి రోడ్డు మీదుగా సుగాలి మిట్టప్రాంతానికి చేరుకొగా గ్రామస్తులు భారీ స్థాయిలో పలుకుతూ టిడిపి పార్టీకి జేజేలు పలకడం జరిగింది అనంతరం నేతగుంటపల్లె సమీపాన ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టు వలన భూములు కోల్పోయిన రైతుల ఆదుకోవాలని సూచించడం జరిగింది అనంతరం సుగాలి మిట్ట ప్రాంతంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి నియోజవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి మాజీ ఎమ్మెల్యే షాజహాన్ భాష తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు నియోజకవర్గ పరిశీలికులు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ జాతీయ నాయకులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు భవిష్యత్తు గ్యారెంటీ అనే నినాదంతో మా పార్టీ ఆధ్వర్యంలో బస్సుయాత్ర చేస్తుంటే వైసీపీ నాయకులు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇలాంటి పనులు ప్రేరేపిస్తున్నారన్నారు రాజకీయాల్లో ఎవరు పార్టీ కార్యక్రమాలు వారు చేసుకునే హక్కు ఉన్నప్పటికీ ఇలా ఇబ్బంది పెట్టడం మంచి పద్ధతి కాదన్నారు ప్రజలు మెప్పించి ఓట్లు వేసుకుంటే మాకు ఎలాంటి అభ్యంతరం లేదని భయపెట్టి దొంగ ఓట్లు చేర్చి వైసిపి గెలవాలని అనుకోవడం జరుగుతుందన్నారు పుంగనూరు నియోజకవర్గంలో యాత్ర విజయవంతం కావడం జరిగిందని ప్రజలంతా బ్రహ్మారథం పడుతున్నారన్నారు గత ప్రభుత్వంలో చేసిన ఏ అభివృద్ధి కార్యక్రమాన్ని కూడా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కొనసాగించలేదన్నారు రాష్ట్రంలో ఉన్న మహిళల అభివృద్ధి లక్ష్యంగా మా పార్టీ మేనిఫెస్టో విడుదల చేయడం జరిగిందని ఆ పథకాలను ప్రజలకు తీసుకుని వెళ్లే విధంగా ఈ యాత్ర సాగుతుందన్నారు వైసిపి ఎన్ని కుళ్ల కుతంత్రాలు చేసినప్పటికీ రాష్ట్రంలో టిడిపి 145 నుండి 150 సీట్లు గెలిచి అధికారం చేపట్టడం జరుగుతుందన్నారు అదేవిధంగా పుంగనూరు నియోజకవర్గంలో కూడా తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు సురేంద్ర యాదవ్ దొరస్వామి నాయుడు తదితర. నియోజకవర్గ మండల పట్టణ నాయకులు పాల్గొన్నారు.

శారీరక ఆరోగ్యంతో మనశ్శాంతి లభిస్తుంది

- అడిషనల్ ఎస్పీ వెంకట్రావ్

విశాలాంధ్ర - చంద్రగిరి: అందరికీ ఫిజికల్ ఫిట్నెస్ అవసరమని దీంతో మానసిక శాంతి లభిస్తుందని తిరుపతి అడిషనల్ ఎస్పీ వెంకట్రావు పేర్కొన్నారు. శనివారం చంద్రగిరి లోని ఓ ప్రైవేట్ హెూటల్లో న్యూ మాంక్స్ తాయ్-చి కుంగ్ ఫు ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యం హీరా మదరస సహకా రంతో తాయ్-చి కార్యక్రమాన్ని ప్రజలందరికీ పరిచయం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిధులు ఈ తాయ్-చి కార్యక్రమం ద్వారా జరిగే ప్రయోజనాలను ఉద్దేశా లను వివరించారు. తాయ్-చి కుంగ్ఫు భౌతిక, మానసిక, మరియు ఆధ్యాత్మిక యుద్ధ కలలని దీనిని ఇంటర్నల్ కుంగ్ ఫు అని కూడా పిలుస్తారని అలాగే సుప్రీం అల్టిమేట్ ఫిస్ట్ అని కూడా పిలుస్తారని, ఇది అంతర్గత శాంతిని పెంపొందించడం లో సహాయ పడుతుందని, వ్యక్తికి ప్రశాంతతను కలిగిస్తుందని ఇది ఒక సాధారణ ధ్రువ కదలిక, ఏకాగ్రత మరియు మనస్సు యొక్క ప్రశాంతతకు రోజువారి అనేక అంశాలలో ప్రభావం చూపుతుందన్నారు. ఇది పూర్తిగా భారతీయ విద్య అని ఇది లోతైన శాసను ప్రోత్సహించి రక్త ప్రసరణను మెరుగువరు స్తుందన్నారు. మన జీవితాల్లో రోజువారి కార్యక్రమాలలో ఏ పరిస్థితుల్లోనైనా సవాళ్ళకు మృదువైన చర్య మరియు శీఘ్ర సమర్థవంతమైన ప్రతిస్పందన కోసం సహాయపడుతుందని తెలిపారు. ఇది అంతర్గత కుంగ్-పు శరీరం యొక్క ఆవశ్య కతను మనసుకు విశ్రాంతిని ఇస్తుందని, ఒక వ్యక్తి నైపుణ్యం సాధించటంలో సహాయ పడటంతో పాటు చి (శక్తి) పనిలో భావోద్వేగ సమతుల్యత మరియు సాధారణ సంబంధం అహంకారాన్ని తగ్గించటం నిరాశ నిస్పృహ శరీరం యొక్క కాఠిన్యాన్ని మనసుకు మృదుత్వాన్ని అందిస్తుందన్నారు. ప్రతి మానవుడు వారి జీవితంలో వ్యక్తిగత మరియు ఆధ్యాత్మిక మార్గంలో పయనించడంలో ఎంతగానో సహాయపడుతుందని తెలిపారు. తిరుపతిలో సెప్టెంబర్ 9,10 వ తారీకులలో కుంపుతో సహా భరతనాట్యం, కూచిపూడి, యోగా,కర్రసాము,కరాటే లాంటి ఆరు విభాగాలల్లో పోటీలు నిర్వహించనున్నట్లు ఈ పోటీల్లో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ డేవిడ్, సంస్థ జనరల్ సెక్రటరీ దినేష్, న్యాయవాది దామోదర్, కుంపు మాస్టర్ జీవి రాఘవ, బాబా ఫరీద్, నాగేశ్వరరావు, హీరా మదరస నిర్వాహకులు అజీజ్, ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఆర్గనైజేషన్ సభ్యులందరూ అడిషనల్ ఎస్పీ వెంకట్రావ్ ను దుస్సాలువాలతో ఘనంగా సన్మానించగా వెంకట్రావ్ చేతుల మీదగా హాజరైన ముఖ్య అతిథులను దుస్సాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - నాయుడుపేట : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలను శనివారం నాయుడుపేట పట్టణ పరిధిలో స్థానిక శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. పాతబస్టాండ్ సర్కిల్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి భారీ పూలమాలలు వేసి వైయస్సార్ అమర్ రహే అంటు నినాదాలు చేశారు. అనంతరం పార్టీ నాయకులు పేదలకు అన్నదానం కార్యక్రమం చేపట్టారు. వైయస్సార్ జయంతిని పురస్కరించుకుని నాయుడుపేట పట్టణ పరిధిలో ఉన్న పలు అనాథ శరణాలయాలు, ప్రభుత్వ ఆసుపత్రి నందు పండ్లు పంచిపెట్టారు. ఈకార్యక్రమం నందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ రెడ్డి కామిరెడ్డి రాజారెడ్డి, చెంగాలమ్మ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, చైర్పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్పర్సన్ రెడ్డి వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, నాయుడుపేట ఏఎంసి చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి, నాయుడుపేట మండల అధ్యక్షురాలు ధనలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు కలికి మాధవరెడ్డి, నాయుడుపేట పట్టణ జె సి ఎస్ కన్వీనర్ చదలవాడ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర- తిరుపతి : భారతీయ జనతాపార్టీ మొట్టమొదట తిరుపతి పట్టణ అధ్యక్షుడిగా ఉన్న కీర్తిశేషులు నల్లా రెడ్డి 23 వవర్ధంతి సందర్భంగా గోవిందరాజస్వామి దక్షిణమాడ వీధి లోని వసంత విహార్లాడ్జ్ వద్ద ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘననివాళి అర్పించారు పేదలకు అన్నదానం చేశారు తిరుపతి బిజెపి అధ్యక్షుడిగా చిత్తూరు జిల్లా బిజెపి అధ్య క్షుడు గా రాష్ట్ర భారతీయ జనతా పార్టీలో అనేక పదవులు లో ఉండి బిజెపి అభివృద్ధికి ఎంతో కృషి చేశారు ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త కృషి చేయాలని తెలియజేశారు ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన వారిలో వారి తనయుడు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి చంద్రారెడ్డి మరియు బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు అక్కిన పల్లి ముని కృష్ణ యాదవ్ చెంగయ్య బంకు చంద్రారెడ్డి కవిత జగదీశ్ రాజశేఖర్రెడ్డి తొండము నాటి సుబ్రహ్మణ్యం రెడ్డివిజయ్కు మార్ రెడ్డి పాల్గొన్నారు.

ఒక్క క్షణం ఆలోచించండి

- యువతలో స్వీయ క్రమశిక్షణ వచ్చినప్పుడే దేశ భవిష్యత్తు అద్భుతంగా ఉంటుంది
- ఎస్పీ పి.పరమేశ్వరరెడ్డి

విశాలాంధ్ర- తిరుపతి : భారతదేశానికి యువతే వెన్నెముక.. ప్రపం చంలోనే అత్యధిక యువత కలిగిన దేశం మన భారతదేశం.. ఆ యు వతే పెడదారిన పడుతున్నదని తెలిసినా కూడా తల్లిదండ్రులు వారిని సరిదిద్దకుండా చూసి చూడనట్లు బాధ్యతారహితంగా వ్యవహరించడం చాలా సిగ్గుచేటని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు ఎక్కడికక్కడ ఉల్లంఘన దారులపై పెనాల్టీలను విధించి నియంత్రణ చేస్తున్నా కూడా నేటి కాలపు హద్దులు మీరిన యువత ఇలా ప్రవర్తించడం చాలా బాధాకరమైన విషయం.ఇటీవల కాలంలో తిరుపతి నగరంలో ట్రాఫిక్ నియ మ నిబంధనలు, రహదారి భద్రత సూత్రాలను ఉల్లంఘించిన వారిపై పోలీసు వారు ఉక్కు పాదం మోపి వాహనాలను ఎక్కడికక్కడ సీజ్ చేస్తూ కట్టడి చేస్తున్నారు. అయినా కూడా చిన్నచిన్న వీధులలో సందు లలో రహదారి భద్రతా సూత్రాలను ఉల్లంఘించి యువత ఇష్టం వచ్చి నట్లు వారి ద్విచక్ర వాహనాన్ని నడు పుతూ ప్రజలను సహచర వాహన దారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అందుకు ఉదాహరణ మనంపై ఫోటోలో చూడవచ్చు .ఇటువంటి ఉల్లంఘ న దారులకు ఏదైనా ప్రమాదం జరిగి నప్పుడు బాధ్యత ఎవరు తీసు కుంటారు. అన్ని తెలిసీ మైనర్లకు/ యువతకు వాహ నాల్ని ఇచ్చిన తల్లి దండ్రులదా? మిడి మిడి జ్ఞానం తో వాహ నాన్ని తీసుకుని రోడ్డు మీదకు వచ్చిన యువతదా. కావున నేటినుండి రోడ్లపై నిర్లక్ష్యంగా బాధ్యత రహితంగా వ్యవహరించే వారి వాహ నాలను సీజ్ చేయడంతో పాటు వారి తల్లిదండ్రులపై ఉక్కు పాదం మోపి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని ఎస్పీ హెచ్చరించారు. ఎంతసేపు అహర్నిశలు కష్టపడే పోలీసు వారే అన్ని చర్యలు తీసుకుని కట్టడి చేయాలంటే చాలా కష్టం. తల్లిదండ్రులు, విద్యాసంస్థలు కూడా తమ బాధ్యతలను గుర్తించుకుని వారి పిల్లల భవిష్యత్తు కోసం ఆలోచించి, వారిని సక్రమ మైన మార్గంలో పయనించేలా మార్గ నిర్దేశం చేయ వలసిన బాధ్యత మీ పైనే ఉందని ఎస్పీ తెలిపారు. అద్భుతమైన అవ కాశాలు, ఉజ్వల భవిష్యత్తు ఉన్న మన దేశంలో యువతగా పుట్టడం మీ అదృష్టం. దయచేసి స్వీయ క్రమశిక్షణను పాటిస్తూ మీ భవిష్య త్తును ఉన్నతంగా, అద్భుతంగా మలచుకుని దేశ అభ్యున్నతికై పాటుపడాలే తప్ప, ఈ విధంగా అనాగరికులుగా ప్రవర్తించి మీ విలువను తగ్గించుకోవడం సబబు కాదని యువతకు సందేశం ఇచ్చారు.యువత తల్లిదండ్రుల అభీష్టం మేరకు ముందుకు వెళ్లాలి తప్ప వారికి భారం కాకూడదు మీ సరదా/తప్పిదం వలన ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే. .మీ తల్లిదండ్రులకు, వేరే వ్యక్తులకు నష్టం కలిగితే దాని ప్రభావం మీ కుటుంబం/ఆ వ్యక్తుల కుటుంబం మొత్తం మీద పడు తుంది. అప్పుడు ఆ కుటుంబం బాధ్యత ఎవరు తీసుకుంటారు, ఈ మొత్తం ప్రక్రియలో జరిగే నష్టము, పాపానికి మీరే కారకులవుతారని గ్రహించి, దయచేసి స్వీయ క్రమశిక్షణ కలిగి ఉండి బాధ్యతాయుతంగా భారతీయ పౌరుడిగా మ హెూన్న తంగా జీవించి, మీ తోటి వారికి ఉప యోగపడాలని అభిలాషిం చారు.తిరుపతి నగర శివారుప్రాంతాలలో యువత ఎవరైనా బైకరేస్లు వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని, మైనర్ లకు వాహనాలు ఇచ్చే వారిపై, వారి తల్లిదండ్రులపై ఉక్కు పాదం మోపి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడమే కాక.. వారు చదువుకుంటున్న విద్యాసంస్థల నుండి సస్పెండ్ చేయిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి హెచ్చరించారు.

విద్యార్థులకు కెరీర్ మార్గదర్శకాలపై అవగాహన

విశాలాంధ్ర- తిరుపతి : విద్యార్థులను అవసరమైన జీవన నైపుణ్యాలతో సన్నద్ధం చేయడానికి మరియు తరగతి గదికి మించి విజయం సాధించడానికి ఉయ్ఆర్విత్ యు చారిటబుల్ ట్రస్ట్ యస్.ని కళాశాలలతో అనుసంధానంగా విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, కెరీర్ మార్గదర్శకాలపై అవగాహన సదస్సులను యస్.వి కళాశాల ఆడిటోరియంలో నిర్వహించారు. ఇందులో భాగంగా 1200 మంది విద్యార్థులు హాజరు అయినారు. విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం అవసరం అని అది విద్యార్థుల భవిష్యత్తుకు పునా ది బాటలని ఉయ్ ఆర్ విత్ యు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు శ్రీ అయ్యప్ప సిగినం తెలిపారు.భావి భారత పౌరులైన విద్యార్థుల భవిష్యత్తుకు కావాల్సిన నైపుణ్యాలను, విలువలను అందిస్తు సమాజం అభివృద్ధిలో విద్యార్థుల గణనీయ పాత్రను తెలియ చేస్తున్న సంస్థ వ్యవస్థాపకులైన అయ్యప్పను యస్.వి కాకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యన్.సుధాకర్ రెడ్డి అభినందించారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కోట: మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 84వ జయంతి వేడుకలు కోట క్రాస్ రోడ్ లో శనివారం ఘనంగా నిర్వహించారు.ముందుగా వైయస్సార్ విగ్ర హానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ సంపత్ కుమార్ రెడ్డి,ఎంపీటీసీ షేక్ మొబిన్ భాష మాట్లాడుతూ వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు ద్వారా పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ గాది.భాస్కర్, చిల్ల కూరు.సాయి ప్రసాద్ రెడ్డి,షేక్.ఇస్మాయిల్, రాజారెడ్డి,పలువురు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పొంగలిలో జెర్రి కలకలం

------ అస్వస్థకు గురైన నలుగురు విద్యార్థులు ------

విశాలాంధ్ర- తిరుపతి : స్థానిక యూనివర్సిటీ వీసి రాజారెడ్డి బంగ్లా ముందు విద్యార్థులు ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బండి చలపతి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి ఆర్కే మాట్లాడుతూ ఈ రోజు ఉదయం టిఫిన్లో జెర్రీ పడటంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని దాదాపుగా రెండు గంటల సేపు నిరసన తెలియచేస్తూ వున్న వొకరుకూడా స్పందించక పోతే వీసి బంగ్లా ముందు ధర్నాకు కుర్చున్నమని జెర్రీ పడిన టిఫిన్ తిన డం వల్ల నలుగురు విద్యార్థులకు వాంతులు అయాయని కనీసం వార్డెన్లు ప్రిన్సిపల్కి సమాచారం ఇచ్చిన వొకరు కూడా స్పందించలేదని తెలియ చేశారు.ఎంత సేపుకి యూనివర్సిటీ ఉన్నత అధికారులు స్పందించక పోవడంతో వీసి బంగ్లా ముందు వున్న రహదారి పై కూర్చొని వాహనాల రాక పోకలను ఆపేస్తే తర్వాత వీసి వచ్చి విద్యార్థులతో మాట్లాడి నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై వెంటనే తగు చర్యలు తీసుకుంటామని తెలియ చేసి, యూనివర్సిటీ రిజిస్ట్రార్ హుస్సేన్ గారిని హెచ్ బ్లాక్ మెస్ తనిఖీ చేయమని ఆదేశించడంతో విద్యార్థులు ఆందోళన విరమిం చారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ప్రవీణ్, వేణు, గిరి, నరేంద్ర, గణేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచితంగా మెడికల్ కిట్ల పంపిణీ

విశాలాంధ్ర- పాకాల : పాకాల మండలంలోని దామలచెరువులో శనివారం చంద్రగిరి శాసనసభ్యులు చెవి రెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజలకు మెడికల్ కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఇటీవల మం డల వ్యాప్తంగా ఆరోగ్య శిబి రాలను ఏర్పాటు చేసి నిర్వహించిన ఉచిత ఆరోగ్య పరీక్షల నివేదికల ఆధారంగా మందులు అవసరమైన సంబంధిత రోగులకు మెడికల్ కిట్లను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వై కాపా నాయకులు , ప్రజలు పాల్గొన్నారు.

సమగ్ర వ్యవసాయ ప్రయోగశాల ప్రారంభం

విశాలాంధ్ర- సత్యవేదు: సత్యవేదులో నూతనంగా నిర్మించిన సమగ్ర వ్యవసాయ ప్రయోగశాలకు స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, జిల్లా కలెక్టర్ వెంకటరమణ సంయుక్తంగా ప్రారంభోత్సవం చేశారు. శనివారం రైతు దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సత్యవేదు పట్టణం ఆత్మ భవనానికి పక్కన 70 లక్షల రూపాయల వ్యయంతో నియమించిన సమగ్ర వ్యవసాయ ప్రయోగశాల భవనానికి జిల్లా కలెక్టర్ వెంకటరమణ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంతో కలిసి రిబ్బన్ కట్ చేశారు.అనంతరం పూ జారి శాస్త్రో త్తంగా పూజలు నిర్వహించి ప్రజాప్రతినిధులతో కొబ్బరి కాయ కొట్టించారు.ముఖ్య అతిథులుగా వ్యవసాయ శాఖ కోడింగ్ డిడిఏ మల్లికార్జున, ఏడిఏలు రమేష్ రెడ్డి ,ధనుంజయ రెడ్డి,నాగార్జున సాగర్,స్థానిక వ్యవసాయ శాఖ ఏడి సుబ్రహ్మణ్యం,స్థానిక ఎంపీపీ ప్రతిమసుశీల్ కుమార్ రెడ్డి,జడ్పిటిసి విజయ లక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి,నారాయణవనం జడ్పిటిసి సుమన్కుమార్, సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండల్ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో రైతులకోసం ఏర్పాటు చేసిన ఆర్బికే లతో రైతులు వ్యవసాయ శాస్త్ర వేత్తలతో నేరుగా మాట్లాడే అవకాశం ఉంద న్నారు. అదే నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేసిన అగ్రీ టెస్టింగ్ ల్యాబ్ తో అగ్రీ లాబ్ తో రైతులు వ్యవసాయనుబంధ ఉత్పత్తులపై నాణ్య తను నిర్ధారించుకుని అధిగ దిగుబడులు పొందవచ్చ న్నారు.ఈ సేవలను రైతులు సద్వినియోగం చేసుకుని వ్యవసాయంలో అభివృద్ధి సాధించాలనికోరారు.ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర రెడ్డి దేశంలోనే ఉచిత విద్యుత్ అమలుతో పాటు అనేక కార్యక్రమాలతో రైతులకు , పేదలకు అండగా నిలిచారని ఆ మహనీయుడు చేసిన కార్యక్రమాలు ఎన్నో వున్నాయని ఆయన జయంతి సందర్భంగా మనం ఆయన్ను గుర్తు చేసు కోవాల్సిన అవసరం వుందనితెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై పురుషోత్తం రెడ్డి,తహసిల్దారు షేక్జరీనా,ఎంపీడీవో చం ద్రశేఖర్, వ్యవసాయ శాఖ ఏవోలు మురళి,సుబ్బారావు జోహార్లత, సంధ్య కీర్తి, వ్యవసాయ అసిస్టెంట్లు,స్వర్ణ, రుద్రయ్య, మదన్మోహన్, సురుటుపల్లి ఆలయ ప్రత్యేక ఆహ్వానితులు బాల్రెడ్డి రాధాకృష్ణ,ట్రస్ట్ బోర్డ్ సభ్యులు మునువేలు,వ్యవసాయ మండల సలహా సంఘం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీలు బాలయ్య,సరవన,మోహన్ రెడ్డి, సర్పం చులు,రవి రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు అపరంజి రాజు,గవ ర్లకృష్ణ య్య, దామోదర్ రెడ్డి,చిన్నదొరై, భాస్కర్నాయుడు,చిన్న, తిలక్ బాబు,గోవింద స్వామి, సన్నాసయ్య,శ్రీధర్ రెడ్డి,ఆనంద్ రెడ్డి, టెంకాయ కిష్టయ్య, ఢిల్లీ బాబు యాదవ్, గురునాథం,వెంకటేశులు పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం అభివృద్ధి కళ్ళారా చూపించిన మహనీయుడు వైయస్సార్

జిల్లాస్థాయి రైతుదినోత్సవ వేడుకల్లో సత్యవేదు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర- సత్యవేదు: పేద ప్రజల అభ్యున్నతి కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సంక్షేమ అభివృద్ధి కళ్ళారా చూపించిన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని సత్యవేదు ఎమ్మెల్యే కోనేటి ఆదమూలం అన్నారు.శనివారం స్థానిక బేరి శెట్టి కల్యాణ మండపంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్ రావు అధ్యక్షతన రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగింది.ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ వెంకటరమణ,వ్యవసాయ శాఖ కోడింగ్ డిడిఏ మల్లికార్జున, ఏడిఏలు రమేష్ రెడ్డి,ధనుంజయ రెడ్డి,నాగార్జునసాగర్,స్థానిక వ్యవసాయ శాఖ ఏడి సుబ్రహ్మణ్యం,స్థానిక ఎంపీపీ ప్రతిమసుశీల్ కుమార్ రెడ్డి,జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి,నారాయణవనం జడ్పిటిసి సుమన్ కుమార్,సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండల్ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయగానే తొలి సంతకం ఉచిత విద్యుత్తు పథకం పైనే నని గుర్తు చేశారు.నిలువ నీడకోసం అడిగిన వారందరికీ ఇండ్లు మంజూరు చేసి గృహ వసతిని కల్పించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ అన్నారు.పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం కాకూడదన్న ఉద్దేశంతో ఫీజు రీఎంబర్స్మెంట్ అమలు అయిందన్నారు. ప్రమాదంలో కోన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న క్షతగాత్రులను సమీప ఆసుపత్రులకు తరలించడానికి దేశంలో ఎక్కడా లేనివిధంగా వైయస్ హయాంలో 108 వాహనాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.అలాగే ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదల చెంతకు వైద్య సేవలను తీసుకుపోయిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డిదే అని అన్నారు.పశువుల బీమాకు సంబంధించి ప్రీమియం సొమ్మును కూడా ప్రభుత్వం చెల్లిస్తున్నట్టు తెలిపారు.తాను ఎమ్మెల్యేగా అధికారం చేపట్టగానే నియోజకవర్గంలో ఎక్కడా కూడా ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు కాకుండా చూడాలని ఇప్పటికే పోలీస్ అధికారులను కోరినట్టు ఆయన చెప్పారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో కేసు నమోదు అయితే కూడా వాటిని కూడా పరిశీలించి వెనక్కి తీసుకోవడానికి పోలీసులను కోరడం జరుగుతుందన్నారు.అయితే ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారుఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై పురుషోత్తం రెడ్డి,తహసిల్దారు షేక్ జరీనా,ఎంపీడీవో చంద్రశేఖర్,వ్యవసాయ శాఖ ఏవోలు మురళి,సుబ్బారావు జోహార్లత,సంధ్య కీర్తి,వ్యవసాయ అసిస్టెంట్లు,స్వర్ణ,రుద్రయ్య, మదన్మోహన్, సురుటుపల్లి ఆలయ ప్రత్యేక ఆహ్వానితులు బాల్ రెడ్డి రాధాకృష్ణ,ట్రస్ట్ బోర్డ్ సభ్యులు మునువేలు, వ్యవసాయ మండల సలహా సంఘం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి,ఎంపీటీసీలు బాలయ్య,సరవన,మోహన్ రెడ్డి, సర్పంచులు,రవి రెడ్డి,వైఎస్ఆర్సిపి నాయకులు అపరంజి రాజు,గవర్లకృష్ణయ్య,దామోదర్ రెడ్డి,చిన్నదొరై, భాస్కర్నాయుడు,చిన్న, తిలక్ బాబు,గోవింద స్వామి,సన్నాసయ్య,శ్రీధర్ రెడ్డి,ఆనంద్ రెడ్డి, టెంకాయ కిష్టయ్య, ఢిల్లీ బాబు యాదవ్, గురునాథం,వెంకటేశులు పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి జిల్లా



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి: చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

విశాలాంధ్ర - రామచంద్రాపురం : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండె చప్పుడుగా నిలిచిన దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నివాళులు అర్పించారు. మహానేత 74వ జయంతి సందర్భంగా రామచంద్రాపురం మండలం సొరకాయలపాళ్యం,నెన్నూరు వద్ద ఆయన వైఎస్ఆర్ విగ్రహానికి,చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం ప్రజలు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షిత్ రెడ్డి కేక్ కట్ చేశారు. పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహానేత సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహానేత తనయుడిగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జనరంజక పాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు. ప్రజాసేవే పరమావధిగా.. రాజన్న బాటలో వైఎస్ జగనన్న సంక్షేమ రాజ్యం అమలు చేస్తున్నారని తెలిపారు. తండ్రి ఆశయ సాధనకు అహర్నిశలు కృషి చేస్తున్నారని వెల్లడించారు. నాడు వైఎస్సార్ సంక్షేమ పథకాల అమలుతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. సుదీర్ఘ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలు తెలుసుకొని ఆ కష్టాలను తీర్చే సంక్షేమ పథకాలను రూపుదిద్దారని పేర్కొన్నారు. ఆయన ప్రవేశ పెట్టిన ఆరోగ్య శ్రీ నుంచి 108 వరకు, ఫీజు రీయింబర్స్మెంట్ నుంచి రుణ మాఫీ వరకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. రాజకీయాల్లో విశ్వసనీయతకు సరికొత్త అర్థం చెప్పిన మహనీయులని ప్రశంసించారు. నేటి యువతకు వైఎస్సార్ పాలన స్ఫూర్తిదాయకమని స్పష్టం చేశారు. రైతు బాగుంటే దేశం బాగుంటుందని బలంగా నమ్మిన వైఎస్సార్ రైతు రాజ్యాన్ని నెలకొల్పారన్నారు. ప్రజాకాంక్షలను తీర్చడంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా చెరగని నవ్వుతో భావితరాల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఏవి బ్రహ్మానంద రెడ్డి, వైఎస్ఆర్సీపీ నాయకులు టి.సిద్ధమునిరెడ్డి, జ్ఞానమ్మ,పాలపర్తి బాబూ యాదవ్, మహేంద్ర రెడ్డి, నీలకంఠ చౌదరి,ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, ముచ్చేలి భాస్కర్ రెడ్డి, కొట్టే చంద్రశేఖర్ రెడ్డి, ఎద్దుల రాజేష్, ఈశ్వర రెడ్డి,పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజల కోసం పరితపించిన మహానేత వైయస్సార్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : పాదయాత్రతో ప్రజల కష్టాలను తెలుసుకొని ఆ ప్రజల అభ్యున్నతి సంక్షేమ ఫలాలు అం దించి వారి కోసమే పరితపించిన మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఎమ్మెల్యే భూమన కొనియా డారు. వైయస్సార్ జయంతిని పురస్కరించుకుని శనివారం ఎస్వీ యూనివర్సిటీలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో వైయస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులర్పిం చారు. ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్రెడ్డి గొప్ప దార్శినికత కలిగిన నేత అన్నారు.ఆయన ప్రజల కోసం అనేక సంక్షేమాలను తీసుకొచ్చారని ,వైఎస్ తనయుడుగా నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమాలను అందించి మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. మహానేత వైయస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేతని కొనియాడారు.ఆయన జయంతిని మనం ప్రతి ఏటా రైతు దినోత్సవంగా జరుపు కుంటున్నమని,రాష్ట్రంలో ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ,వైద్య,ఇంటి నిర్మాణ కార్యక్రమాలకు వైయస్ఆర్ పేరు పెట్టి ఆయనను గౌరవిస్తున్నామని తెలిపారు.

పేదల గుండె చప్పుడు వైఎస్ఆర్

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలో దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి వేడుకలు శనివారం వైఎస్ఆర్సిపి మండల పార్టీ కన్వీనర్ ఆరణి విద్యానాథరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసారు భారీ స్థాయిలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల గుండెల్లో ఎప్పుడు చిరస్థాయిగా ఉండిపోయే వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి. పేదవాడి గుండె చప్పుడు బాగా తెలిసిన వ్యక్తి. తెలుగువారికి బ్రాండ్ అంబాసిడర్ ఆయన. తెలుగు జాతి ఉన్నంత కాలం చరిత్రలో రాజశేఖరరెడ్డి నిలిచిపోయారాన్నరు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి, జేసిఎస్ కన్వీనర్ అందేన భాస్కర్ రెడ్డి, సురుటుపల్లి దేవస్థానం డైరెక్టర్ అజయ్ కుమార్ రెడ్డి, బి ఎన్ కండ్రిగ గ్రామ ఉపసర్పంచ్ కె ఎం రాజ, సర్పంచ్ బూదూరు వెంకటమ్మ , ఎంపీటీసీ పుట్టయ్య, తులసి యాదవ్, వెంకటయ్య యాదవ్, మండల ఎస్సీ సెల్ నాయకుడు అత్తివరం ధర్మయ్య, మునిరత్నం నాయుడు, చింతా మణి, నాగూర్ నాయుడు లక్ష్మి నారాయణ నాయుడు,గిరి రెడ్డి, వైయస్సార్ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్లు ప్రారంభం

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట పట్టణపరిధిలో శనివారం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతిని పురస్కరించుకుని, రెండు వైయస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్లను స్థానిక ఎల్ ఏ సాగరం, పాత ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణం నందు స్థానిక శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ప్రారంభించారు. సుమారు రెండు కోట్ల 25లక్షల నిర్మాణ వ్యయంతో ఈఆసుపత్రులను నిర్మించారు. ఈ అర్బన్ హెల్త్ సెంటర్లు ప్రారంభంతో పట్టణంలోని పలు ప్రాంత పేదలకు వైద్య సదుపాయం కలుగునుంది. ఈఆసుపత్రుల నందు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు వైద్య సేవలు లభిస్తాయి. ఆసుపత్రికి వచ్చే రోగులకు, రోగ నిర్ధారణ పరీక్షలు జరిపి,వీరికి అవసరమైన వైద్య సేవలను అందించనున్నారు. ఆసుపత్రి ఆవరణ నందు నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తో కలిసి సంజీవయ్య చెట్లు నాటే కార్యక్రమం చేపట్టారు. ఆసుపత్రి ఆవరణ నందు భారీ కేక్ కటింగ్ జరిపి, వైయస్సార్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు.ఈకార్యక్రమంలో తిరుపతి జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీహరి హాస్పిటల్ కాంట్రాక్టర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, చెంగాలమ్మ గుడి చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, నాయుడుపేట ఏఎంసి చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, నాయుడుపేట మండల అధ్యక్షురాలు కె ధనలక్ష్మి, కౌన్సిలర్లు పాపారెడ్డి చంద్రారెడ్డి, పాలేటి నాగార్జున, తొడకాటి విజయ్,సాధు శాంతమ్మ, కాలగంద సుమ,దారా రవి, నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది వైఎస్ఆర్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

అమరజీవి వైయస్సార్

విశాలాంధ్ర -బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణమునందు శనివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. పేదలకి అన్నదానం చేపట్టారు,ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖర్ రెడ్డి జనరంజ కమైన పాలన సాగించి ఆంధ్రుల హృదయాల్లో సముచిత స్థానాన్ని పొందుకున్నారు రాజశేఖర్ రెడ్డి మరణంతో ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్లో పార్టీని అధికారంలోకి తెచ్చి చరిత్రను సృష్టించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి ఏఎంసీ చైర్మన్ ఉగ్గుమూడి సంధ్య,సోషల్ మీడియా కో కన్వీనర్ యనమల ప్రసాద్ పాల్, గోపాల్ రెడ్డి, పోచమనేని ప్రభాకర్ నాయుడు, జయచంద్ర నాయుడు, వైస్ ఎంపీపీ మునికృష్ణారెడ్డి కంచన పుత్తూరు గురవయ్య, భవాని శంకరాపురం సర్పంచ్ చింత రాజయ్య, సోషల్ మీడియా కో కన్వీనర్లు ఆనంద్, హేమంత్, మునిరాజా, మురళి, చంద్రశేఖర్, పాల్గొన్నారు.

రాహుల్ గాంధీపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

------ కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక ------

విశాలాంధ్ర - గూడూరు : మోదీ రాహుల్ గాంధీపై కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని అని వెంకటగిరి, సర్వేపల్లి నియోజకవర్గాల ఇన్ చార్జ్ లు పంటా శ్రీనివాసులురెడ్డి, పూల చంద్ర శేఖర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ కర్ణాటక రాష్ట్రంలో ఒక అంశంపై మాట్లాడితే నరేంద్ర మోడీ అధికారాన్ని ఉపయోగించి గుజరాత్ రాష్ట్రంలో కేసు నమోదు చేయించి పార్లమెంటు సభ్యత్వం రద్దు చేయడం హేయమైన చర్య అని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రభుత్వ గృహాన్ని ఖాళీ చేయించడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నోసార్లు అధికారం చేపట్టినా ఇతర పార్టీలకు అధికారం లేకపోయినా కూడా ఇటువంటి కక్ష సాధింపు చర్యలకు పూనుకోలేదన్నారు. నరేంద్ర మోడీ చేస్తున్న అరాచకాలు ఈ దేశ ప్రజలు గమనిస్తున్నారన్నారు. 2024లో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు మోదీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇకనైనా నరేంద్ర మోడీ ఇటువంటి చర్యలకు స్వస్తి పలకాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బండి భాస్కరరెడ్డి, సుబ్బారావు, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.